గణనాథుడి పూజల్లో పాల్గొన్న
రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి

మత సామరస్యానికి ప్రతీక వినాయక చవితి

ఆమనగల్లు, సెప్టెంబర్ 15: మత సామరస్యానికి ప్రతీక వినాయక చవితి అని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని యువసేన యూత్ గణేశ్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడిని ఆదివారం రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా గణేశ్ ఉత్సవ కమిటీ సభ్యులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం గోలి శ్రీనివాస్‌రెడ్డి గణనాథుడికి పూజలు చేశారు. అనంతరం గణేశ్ ఉత్సవ కమిటీ సభ్యులు అతిథులను సత్కరించారు. కార్యక్రమంలో యువసేన యూత్ ఉత్సవ కమిటీ సభ్యుడు కొమ్ము ప్రసాద్, ఏఎంసీ మాజీ డైరెక్టర్ సుభాశ్, బీఆర్ఎస్ నాయకులు కిరణ్, సైదుల్, సుమన్ ఉత్సవ కమిటీ సభ్యులు శ్రీను, మహేశ్‌యాదవ్, విజయ్, నాయకులు రాజేశ్, మదన్, శివ, చింటు పాల్గొన్నారు.

సాంకేతికత అభివృద్ధికి నూతన ఆవిష్కరణలు దోహదం

హకథాన్‌లో పాల్గొన్న బృందాలు

మొయినాబాద్, సెప్టెంబర్ 15 : ప్రతి రంగంలోనూ నూతన ఆవిష్కరణలు చేయడం చాలా అవసరమని విష్ణు ఫౌండేషన్ సీఈవో ఎంకె కౌశిక్ అన్నారు. మండల పరిధిలోని చిలుకూరు గ్రామంలోని కేజీరెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో ఆదివారం ఇన్‌స్టిట్యూషన్ ఇన్నోవేషన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్మార్ట్ ఇండియా ఇంటర్నల్ హకథాన్ కార్యక్రమానికి ప్రధాన సౌకర్యకర్తలుగా సీఐఎస్‌టీ హెడ్, ఐఐసీ కన్వీనర్ సమ్యాక్త, కెఏఎస్‌ఈ సీఈవో, ఐఐసీ అధ్యక్షుడు సత్య వ్యవహరించారు. హకథాన్‌లో 60 బృందాలు పాల్గొని వ్యవసాయ, సాంకేతికత, ఆహారం, జీవ శాస్త్రం, పునరుత్పత్తి శక్తి, ఆరోగ్య రంగాల్లో కొత్త ఆలోచనలు వారు ప్రదర్శించారు. వారు సమర్పించిన ఆవిష్కరణలు ఎన్నో సమస్యలను పరిష్కరించేలా ఉండటంతో వాటిలో 40 బృందాలను తదుపరి పోటీలకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంకేతికత అభివృద్ధి చేయడానికి కొత్త ఆవిష్కరణలు చాలా అవసరమని అన్నారు. కార్యక్రమంలో కేసీ రెడ్డి ఇంజినీరింగ్ కళాశాల డైరెక్టర్ రోహిత్, ప్రిన్సిపాల్ ఎస్ సాయి సత్యనారాయణరెడ్డి, అరోరా యూనివర్సిటీ ఆర్జెజ హబ్ లీడ్ మేఘన బండి, ఇలాహి సొల్‌స్టైల్‌హబ్ వ్యవస్థాపకురాలు భారతిబేరి, వైస్ ప్రిన్సిపాల్ ఎంఎన్ నర్సయ్య, సీఐఎస్‌టీ అధ్యాపకులు శ్రీనివాస్, సంధ్య, బి.లింగంనాయక్, శేషప్ప, బి.మోహన్, పాల్గొన్నారు.

మగ్గం అల్లికలపై ఉచిత శిక్షణ ప్రారంభం

షాబాద్, సెప్టెంబర్ 15: నేడు షాబాద్‌లో మహిళలకు మగ్గం అల్లికలపై ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు బ్రెడ్ స్వచ్ఛంద సంస్థ కో-ఆర్డినేటర్ సత్తయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. బ్యాంకర్ల గ్రామీణ ఔత్సాహికుల అభివృద్ధి సంస్థ సహకారంతో బ్రెడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రంగారెడ్డిజిల్లాలోని గ్రామీణ ప్రాంతాల మహిళలకు ఉచితంగా జార్దోసి, మగ్గం అల్లికల శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. బ్రెడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 18 సంవత్సరాల నుంచి 40 సంవత్సరాల లోపు మహిళలందరికీ షాబాద్ మండల కేంద్రంలో మగ్గం వర్క్ నేర్పించబడుతుందన్నారు. ఆసక్తి కలిగిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. శిక్షణకు వచ్చిన మహిళలందరికీ ఉచిత మధ్యాహ్న భోజనం వసతి ఉంటుందని, శిక్షణ పూర్తయిన తర్వాత సర్టిఫికెట్‌తో పాటు మగ్గం వేసిన బ్లౌజ్ ఒకటి ఉచితంగా ఇవ్వబడుతుందన్నారు. శిక్షణ సమయం ఉదయం 9:30 నుంచి సాయంత్రం 4:30గంటల వరకు ఉంటుందని తెలిపారు. పూర్తి వివరాలకు 9949104515 నంబర్‌కు సంప్రదించాలని ఆయన కోరారు.

గుంతల పూడ్చివేత

చేవెళ్లటౌన్, సెప్టెంబర్ 15: కొన్ని రోజులుగా కురిసిన వర్షాలకు ఆలూర్ గ్రామానికి వెళ్లే రోడ్డు పూర్తిగా ధ్వంసమై రాకపోకలకు వాహనదారులు ఇబ్బందులు పడుతుండడంతో ఆలూర్ గ్రామానికి చెందిన ఫ్రెండ్స్ హెల్పింగ్ గ్రూప్ సభ్యులు స్పందించి ఆలూర్ గేట్ నుంచి గ్రామంలోని హై స్కూల్‌వరకు గుంతలను పూడ్చి వేశారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ హెల్పింగ్ గ్రూప్ సభ్యులు శేఖర్, తలారి రమేశ్, రాజు, మహేశ్ నవీన్, నాని, పృథ్వీరాజ్, చింటూ, ప్రశాంత్, రాహుల్, శేఖర్ పాల్గొన్నారు.

‘ పేదలకు వైద్యవిద్య అందని ద్రాక్షగా మారింది’

జీవో నం.33ని రద్దుచేయాలని ఆందోళన చేస్తున్న
బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు రాంనర్సింహ గౌడ్, బీఆర్ఎస్వీ నాయకులు

బడంగ్‌పేట, సెప్టెంబర్ 15 : పేద విద్యార్థులకు వైద్యవిద్య అందని ద్రాక్షగానే మిగిలిం దని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు వీరమళ రామ్‌నర్సింహగౌడ్ ఆరోపించారు. ఆదివారం వైద్య విద్యను స్థానికత నిర్ణయించడానికి జీవో నం.33ని రద్దు చేయాలని బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో చేపట్టిన మంత్రుల ఇండ్ల ముట్టడి కార్యక్రమం ఉద్రిక్తంగా మారింది. మహేశ్వరం నియోజకవర్గం నుంచి విద్యార్థులు మంత్రుల నివాసాల ముట్టడి కార్యక్రమానికి రాంనర్సింహగౌడ్ ఆధ్వర్యంలో తరలి వెళ్లారు. తెలంగాణ భవన్ నుంచి వెళ్తుండగా పోలీసులు అడ్డుకున్నారు. ప్రైవేట్ మెడికల్ కళాశాలలు, డ్రీమ్ యూనివర్సిటీ హోదాకు దరఖాస్తులు చేసుకోవడం జరుగుతుందన్నా రు. 50 శాతం కన్వీనర్ కోటా సీట్లు కేటాయించుకోవడంతో విద్యార్థులు నష్ట పోతున్నారన్నారు. జీవో నం. 33ను కొనసాగించాలని ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించిందని, పిటిషన్ ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. మాజీ సీఎం కేసీఆర్ జిల్లాకు ఒక మెడికల్ కళాశాలను ఏర్పాటు చేశారని ఆయన గుర్తు చేశారు. పక్క రాష్ట్రాల్లో కౌన్సెలింగ్ చేస్తూ అడ్మిషన్లు అవుతుంటే ఇక్కడ అతిగతి లేదన్నారు. కార్యక్రమంలో పోతుల రమేశ్ గౌడ్, కొంపల్లి సురేశ్, నరేశ్, సాయికుమార్ వంశీ, సందీప్, సురేశ్, మల్లేశ్, వరుణ్, రమేశ్, ప్రేమ్ పాల్గొన్నారు.

వైశ్యవికాస వేదిక గురు పూజోత్సవం

ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని వైశ్యవికాస వేదిక ఆధ్వర్యంలో గురు పూజోత్సవం 2024 కార్యక్రమాన్ని ఆదివారం చంపాపేట డివిజన్ పరిధిలోని కర్మన్ ఘాట్ లక్ష్మి కన్వెన్షన్ హాల్లో నిర్వహించారు. వైశ్య వికాస వేదిక ఫౌండర్ వీ-3 న్యూస్ చానల్, విశ్వంభర దినపత్రిక అధినేత డాక్టర్ కాచం సత్యనారాయణ గుప్త అధ్యక్షతన 200 మంది వైశ్య ఉపాధ్యాయులను సన్మానించారు. ముఖ్యఅతిథిగా ప్రొఫెసర్ కోదండరాం విచ్చేసి ఉపాధ్యాయులను సన్మానించి, ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న సత్యనారాయణను అభినందించారు.

- చంపాపేట

కరోనా సమయంలో వేలాది కుటుంబాలకు స్వయంఉపాధి కల్పించిన సామాజిక కార్యకర్త దోసపాటి రాము, ప్రాజెక్ట్ ప్రిషా కో - ఆర్డినేటర్ యశస్విని జొన్నలగడ్డకు జీపీ సోషల్ ఇంపాక్ట్ అవార్డు లభించింది. నాగోల్ డివిజన్ పరిధి రాక్‌హిల్స్‌కాలనీలోని రైస్ ఏటీఎం వద్ద జేసీఐ ఇండియా సభ్యులు జేసీ చందా, జేసీ అరవింద్ అవార్డును వారికి అందజేశారు.

- మన్సూరాబాద్

పురస్కారాలు ప్రదానం

జీవీఆర్ కల్చరల్ ఫౌండేషన్ నిర్వహణ ఆధ్వర్యంలో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో అనుపోజు జయశ్రీ స్మారక చిత్రకళా పురస్కారాల కార్యక్రమం రవీంద్రభారతిలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సినీనటుడు మురళీమోహన్ విచ్చేసి చిత్రకారులు ఉదయ్‌కమార్ మార్లపూడి పాలకొల్లు, స్పందన వాసిరెడ్డికి అనుపోజు జయశ్రీ స్మారక చిత్రకళా పురస్కారం ప్రదానం చేశారు.

– రవీంద్రభారతి, సెప్టెంబర్ 15

ఏఐటీయూసీ సమావేశాలను విజయవంతం చేయాలి

మొయినాబాద్‌లో కౌన్సిల్ సమావేశాల వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

మొయినాబాద్, సెప్టెంబర్15: ఏఐటీయూసీ రాష్ట్ర సెమినార్, రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు నిర్వహించనున్నట్లు ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు, జిల్లా అధ్యక్షుడు కె రామస్వామి అన్నారు. ఈ నెల 23, 24వ తేదీల్లో మహేశ్వరం నియోజకవర్గంలోని తుక్కుగూడలోని నిర్వహించనున్న సెమినార్‌కు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆదివారం మొయినాబాద్ మండల కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుక్కుగూడలో జరగనున్న సెమినార్, కౌన్సిల్ సమావేశాల్లో ఏఐటీయూసీ భవిషత్ కార్యాచరణపై చర్చించి తీర్మానాలు చేస్తామని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబించే కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగట్టడమే లక్ష్యంగా ఏఐటీయూసీ పని చేసుందని చెప్పారు. కార్మిక చట్టాలను పకడ్బందీగా అమలు చేసే విధంగా ప్రభుత్వాలపై ఒత్తిడి చేసే దిశగా ఏఐటీయూసీ విధి విధానాలను ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి కె శ్రీనివాస్, భవన నిర్మాణ కార్మిక రంగం జిల్లా ఉపాధ్యక్షుడు ప్రభాకర్, యాదయ్య, దర్శన్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

వినాయకుడి లడ్డూ వేలం

వేలంపాటలో దక్కించుకున్న లడ్డూతో వెంకట్‌రావు కుటుంబ సభ్యులు

తుర్కయాంజాల్, సెప్టెంబర్ 15: తుర్కయాంజాల్ మున్సిపాలిటీ పరిధి కమ్మగూడ ప్రగతినగర్ కాలనీ ఫేజ్-2లో టైగర్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి లడ్డూను అదే కాలనీకి చెందిన పల్లం వెంకట్‌రావు రూ.26వేలకు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా టైగర్స్ యూత్ సభ్యులను ఆయన అభినందించారు.

షాబాద్: రేగడిదోస్వాడలో వినాయకుడి లడ్డూను దక్కించుకున్న శ్రీనివాస్

షాబాద్ : షాబాద్ మండలంలోని రేగడిదోస్వాడలో నిర్వహించిన గణనాథుడి లడ్డూ వేలం పాటలో స్థానికుడు గుండాల శ్రీనివాస్ కైవసం చేసుకున్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల యువకులు పాల్గొన్నారు.

చేవెళ్లటౌన్ : చేవెళ్ల మండల కేంద్రంలోని అంగడి బజార్ కాలనీలో ప్రతిష్ఠించిన వినాయకుడి లడ్డూను చేవెళ్ల గ్రామానికి చెందిన తలారి ప్రకాశ్ రూ.7101లకు కైవసం చేసుకున్నారు. అనంతరం వినాయక కమిటీ సభ్యులు వారికి లడ్డూను అందజేశారు.



చేవెళ్ల టౌన్: వినాయక లడ్డూను అందజేస్తున్న కమిటీ సభ్యులు

రేపు విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం

మన్సూరాబాద్, సెప్టెంబర్ 15: విశ్వకర్మ జయంతిని పురస్కరించుకుని 17న విశ్వకర్మ స్వర్ణకార సంఘం, హయత్‌నగర్ కమిటీ ఆధ్వర్యంలో మన్సూరాబాద్ డివిజన్ హయత్‌నగర్ పరిధి వినాయక్‌నగర్ కమ్యూనిటీ హాల్‌లో శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు సంఘం గౌరవ అధ్యక్షుడు రాగిఫణి సతీశ్ కుమార్ తెలిపారు. మన్సూరాబాద్, వినాయక్‌నగర్ కాలనీలో ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవ కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించారు. మంగళవారం ఉదయం 8:30 గంటల నుంచి యజ్ఞ మహోత్సవ కార్యక్రమం ప్రారంభమవుతుందని తెలిపారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. కార్యక్రమంలో ముఖ్య సలహాదారుడు పెరికేటి నాగరాజు చారి, అధ్యక్షుడు కొండోజు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి కమ్మదనం సంతోష్ చారి, కోశాధికారి చెన్నోజు కేశవాచారి, యజ్ఞ మహోత్సవ కమిటీ అధ్యక్షుడు చేపూరి యాదగిరిచారి, ప్రధానకార్యదర్శి తుడిమిళ్ల ప్రవీణ్‌చారి పాల్గొన్నారు.

విశ్వకర్మ యజ్ఞ మహోత్సవ బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న సంఘం
గౌరవ అధ్యక్షుడు రాగిఫణి సతీశ్ కుమార్

కల్యాణం కమనీయం

షాద్‌నగర్‌టౌన్, సెప్టెంబర్ 15: శ్రావణ నక్షత్రాన్ని పురస్కరించుకుని షాద్‌నగర్ పట్టణంలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామివారి కల్యాణోత్సవాన్ని ఆదివారం కనుల పండువగా నిర్వహించారు. ఆలయంలో స్వామివారికి విశేష పూజలు చేశారు. అనంతరం దేవాలయ ప్రాంగణంలో వేదమంత్రోచ్ఛరణలతో స్వామివారి కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. అంతకుముందు స్వామివారి పల్లకి సేవ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో భక్తులు, అర్చకులు పాల్గొన్నారు.

స్వామివారి కల్యాణోత్సవాన్ని నిర్వహిస్తున్న అర్చకులు



స్వామివారి పల్లకీ సేవ నిర్వహిస్తున్న భక్తులు

గణేశ్ నిమజ్జనం రూటు ఖరారు

- శ్రీరమణ చౌరస్తా వద్ద ఫ్లై ఓవర్ బ్రిడ్జి కింద నుంచే ఛే నంబర్ మీదుగా విగ్రహాల తరలింపునకు ఏర్పాట్లు
- 12 ఫీట్ల విగ్రహాలకు ఫ్లైఓవర్ కింద నుంచే అనుమతి
- ఎక్కువ ఎత్తు ఉంటే శ్రీరమణ నుంచి అలీకేఫ్ మీదుగా తరలింపు

అంబర్‌పేట, సెప్టెంబర్ 15 : ఈ నెల 17న గణనాథుల నిమజ్జనం సందర్భంగా అంబర్‌పేట నుంచి నిమజ్జనానికి వెళ్లే గణనాథులకు రూట్ మ్యాప్‌ను ట్రాఫిక్ పోలీసులు సిద్ధం చేశారు. ఈ మేరకు ఛే నంబర్, తిలక్‌నగర్ తదితర చోట్ల బోర్డులను కూడా ఏర్పాటు చేశారు. ఛే నంబర్ ఫ్లైఓవర్ పనులు జరుగుతున్నందున ఈ ఏడాది నిమజ్జనానికి ఇబ్బంది కలుగవచ్చని అంతా అనుకున్నారు. కానీ నిమజ్జనం సాఫీగా సాగేందుకు ఫ్లైఓవర్ కింద నుంచి రోడ్డును సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే పోలీసు ఉన్నతాధికారులు ఇక్కడకు వచ్చి సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్‌కు చెప్పి తాత్కాలిక రోడ్డును సిద్ధం చేయాలన్నారు. అందుకనుగుణంగా పనులు జరుగుతున్నాయి. అయితే ఈ దారి గుండా కేవలం 12 ఫీట్ల ఎత్తు గల వినాయకులను మాత్రమే అనుమతిస్తారు. 12 కంటే ఎత్తు ఉన్న వినాయకులను శ్రీరమణ చౌరస్తా నుంచి అలీకేఫ్, జిందాతిలస్మాత్, ఛే నంబర్ మీదుగా అనుమతిస్తారు. అలాగే 12 ఫీట్ల ఎత్తు ఉన్న వినాయకులను ఛే నెంబర్ నుంచి తిలక్‌నగర్, శివం రోడ్డు, ఓయూ చౌరస్తా, ఫీవర్ చౌరస్తా నుంచి ట్యాంక్‌బండ్‌కు అనుమతిస్తారు. 12 ఫీట్ల కంటే తక్కువ ఉన్న వినాయకులను తిలక్‌నగర్, ఫీవర్ చౌరస్తా నుంచి ట్యాంక్ బండ్‌కు అనుమతిస్తారు. దీనికి సంబంధించిన బోర్డులను కూడా ట్రాఫిక్ పోలీసులు ఏర్పాటు చేశారు.

అలరించిన నృత్య ప్రదర్శనలు

వినాయక చవితి నవరాత్రి వేడుకలను పురస్కరించుకుని అతుల్య డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో మియాపూర్ డివిజన్ పరిధిలోని జేపీనగర్ కమ్యూనిటీహాల్‌లో నిర్వహించిన చిన్నారుల నృత్య ప్రదర్శనలు ఆహూతులను ఎంతగానో అలరించాయి. అకాడమీ నిర్వాహకురాలు, శిక్షకురాలు లక్ష్మీదుర్గ నేతృత్వంలో పెద్ద సంఖ్యలో చిన్నారి కళాకారులు కూచిపూడి నృత్య ప్రదర్శనలను ఎంతో నైపుణ్యంతో ప్రదర్శించారు.

– మియాపూర్, సెప్టెంబర్ 15

ఘన సన్మానం

షాద్‌నగర్‌రూరల్, సెప్టెంబర్ 15: లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ఫరూఖ్‌నగర్ మండలం విత్యాల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవిని ఘనంగా సన్మానించారు. ఆదివారం క్లబ్ ఆధ్వర్యంలో ఆచార్య దేవోభవ కార్యక్రమాన్ని నిర్వహించి పాఠశాలల్లో నిర్వహించే వినూత్న కార్యక్రమాలకు తనను సన్మానించి ప్రశంసా పత్రాన్ని అందజేసినట్లు ఆయన తెలిపారు. పాఠశాలలో విద్యార్థులతో మొక్కలు నాటడం, మట్టి గణనాథులను తయారు చేయించడం, ఆరోగ్యం, శుభ్రతపై అవగాహన కల్పించడంతో పాటు బడికి రాని విద్యార్థుల ఇంటి వెళ్లడం, ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం వంటి వినూత్న కార్యక్రమాలకు సన్మానించడం సంతోషంగా ఉందన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని వినూత్న కార్యక్రమాలను చేయనున్నట్లు పేర్కొన్నారు.

ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనది

కమలాకర లలిత కళాభారతి, లైనెస్ క్లబ్ ఆఫ్ సంస్కృతి ఆధ్వర్యంలో శ్రీకృష్ణ దేవరాయ తెలుగు భాషా నిలయం ఆడిటోరియంలో ఆదివారం భారతరత్న డాక్టర సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా పలువురు ఉపాధ్యాయులకు పురస్కారాలను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో సాహితీవేత్తలు ఆచార్య మల్లాప్రగడ శ్రీమన్నారాయణమూర్తి, ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి, డాక్టర్ వడ్లూరి ఆంజనేయ రాజు, తూములూరి బ్రమరాంబిక, శైలజామిత్ర పాల్గొని ఉపాధ్యాయ వృత్తి ప్రాధాన్యత గురించి తమ ప్రసంగంలో కొనియాడారు.

– తెలుగు యూనివర్సిటీ

ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో భజన కార్యక్రమం

భక్తిభజన సంకీర్తన ప్రచార పరిషత్ అధ్యక్షులు జె.ఎస్వీ శివప్రసాద్ ఆధ్వర్యంలో నగరంలోని సైదాబాద్ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో ఆదివారం ప్రత్యేక భజన కార్యక్రమం నిర్వహించారు. జగద్గురు పుష్పగిరి శంకరాచార్య మహాసంస్థాన పీఠాధిపతులు అభినవోద్దండ శ్రీ విద్యాశంకర భారతీ మహాస్వామి ముఖ్య అతిథిగా పాల్గొని అనుగ్రహభాషణము చేశారు. విశ్రాంత ఐఏఎస్ అధికారి డాక్టర్ కె.వి రమణాచారి తదితరులు పాల్గొన్నారు.

– తెలుగు యూనివర్సిటీ

సమస్యలు పరిష్కరించాలి

ప్రజలకు మౌలిక సౌకర్యాలను కల్పించడానికి అభివృద్ధి పనులు చేపడుతామని నాంపల్లి ఎమ్మెల్యే మహ్మద్ మాజీద్ హుస్సేన్ అన్నారు. ఆదివారం మెహిదీపట్నం,ఆసిఫ్‌నగర్ డివిజన్ల ప్రజలు ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్‌ను కలిసి తమ బస్తీల సమస్యలు విన్నవించారు. స్పందించిన ఎమ్మెల్యే ప్రజలకు ఇబ్బందులు లేకుండా మౌలిక వసతులు కల్పిస్తామన్నారు.

– మెహిదీపట్నం, సెప్టెంబర్ 15

లంగర్‌హౌస్‌లో పోలీసుల ఫ్లాగ్ మార్చ్

హరిదాస్,లక్ష్మీనగర్,కాళిదాస్ పురా,ప్రశాంత్‌నగర్ ప్రాంతాల్లో ఆదివారం రాత్రి గోల్కొండ ఏసీపీ సయ్యద్ ఫయాజ్ ఆధ్వర్యంలో లంగర్‌హౌస్ ఇన్‌స్పెక్టర్ రఘుకుమార్ నేతృత్వంలో పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.

– మెహిదీపట్నం సెప్టెంబర్ 15